**కథ**

## "ఏమండీ! ఈ టేబుల్ ఇటు మార్చేద్దాం! కొంచెం సాయం పట్టండి" అంది ఊర్మిళ.

## "అబ్బ! ఇప్పుడా టేబుల్ అక్కడ వుంటే పోయిందేముంది?" అడిగాడు లక్ష్మణరావు.

## "ఏమీ పోలేదు. అందమే పోయింది"

''దానికుండే అందమే దానికి ఉంటుంది. లేనిది లేదు. అక్కడిది ఇక్కడ ఇక్కడిది అక్కడ మార్చేస్తే లేని అందం వస్తుందా?'' అడిగాడు లక్ష్మణరావు కదలకుండా అక్కడే కూర్చుని.

''మీ వేదాంతం కట్టిపెట్టి కాళ్లు కట్టిబెట్టి కాస్త సాయం పడతారా?''

''అవును మరి. పండక్కి వియ్యాల వారు వస్తారు. ఇల్లంతా దులిపి, సర్ది, ఉన్నంతలో అందంగా అమర్చాలని నేను ఆరాటపడు తుంటాంటే, మీరు చీమకుట్టినట్లైనా లేకుండా అలా పేపరు పట్టుకు కూర్చుంటే ఎలా?'' అడిగింది ఊర్మిళ.

# కొత్త పాఠాలు

''ఊ! తప్పుతుందా, దేవిగారి ఆజ్ఞ. పేపరు చదివేందుకు అన్నీ విఘ్నాలే!''

''ఏముంది? ఆ పేపర్లో! కిడ్నాప్‌లు, హత్యలు, రైలు ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, భూకంపాలు, ఈ పార్టీవాళ్ళు ఆ పార్టీవాళ్ళని, ఆ పార్టీవాళ్ళు ఈ పార్టీవాళ్ళని దుమ్మెత్తి పోసుకోడాలు, నరుక్కోడాలు, ధర్నాలు, వాకౌట్‌లు... అంతేకదా?'' అంది ఊర్మిళ.

''పేపర్లో న్యూసంతా వొక్క బ్రాకెట్‌లో సింపుల్‌గా చెప్పేశావు. బాగానే వుంది. కానీ నువ్వు చెప్పిన వన్నీ ఒక్కొక్కటీ ఎక్కడ? ఎప్పుడు? ఎలా? ఎవరితో? ఎవరివల్ల జరిగాయో నా వివరాలు తెలుసుకోవాలి కదా! అందుకే ఈ పేపరు చదవాలన్న మాట'' అన్నాడు తాపీగా లక్ష్మణరావు.

''రిటైరైపోయారు కదా ఇవాళ పొద్దున్న పేపరు వచ్చిందగ్గర్నుంచీ మళ్ళీ రేపు కొత్తపేపరు వచ్చేవరకూ ఇరవై నాలుగ్గంటలు టైముంది. తాపీగా చదువుకోవచ్చు. మీరు చదవకపోయినా వచ్చిన నష్టం లేదు. నిన్న టీవీలో అన్ని ఛానళ్ళలోను వచ్చిన వార్తలే అందులో వుంటాయి. కొత్తగా చదివి తెలుసుకుని చేసేదేమీ లేదు. మీరు వెళ్ళి వాళ్ళని ఉద్ధరించాలా జరిగేవి జరుగుతూనే వుంటాయి. మీరు చదివి తెలుసుకున్నంత మాత్రాన అక్కడ జరిగేవి జరక్కుండా ఆగిపోవు''

''ఇప్పుడు ఈ పన్లే నా సాయం లేకపోతే ఆగిపోతాయంటావు.''

''ఓహో! అదా నీ కడుపుమంట? నేను సర్దితే మరి నీకు నచ్చదాయె! అది ఇలా పెట్టకూడదూ, ఇది అలా పెట్టకూడదూ, మీకసలు ఏమీ తెలియదు అంటావుకదా! అందుకే నాకేమీ తెలియదని ఒప్పేసుకుని పేపరు చదువుకుంటూ కూర్చున్నాను'' అన్నాడు లక్ష్మణరావు సమయం దొరికింది కదాని చురకవేస్తూ.

''సంతోషించాంలెండి. అలాగే ఈ సోఫా కూడా సాయం పట్టండి'' అంటూ అక్కడిది ఇక్కడ ఇక్కడిదక్కడ పెట్టి, ఫ్లవర్ వాజులు, సీనరీస్ అన్నీ అందంగా అమర్చి, నాలుగుసార్లు అన్ని కోణాల్లోంచీ, దగ్గర్నించీ, దూరాన్నించీ, చూసి తృప్తిగా మురిసిపోతూ ''ఇప్పుడెలా వుందండీ?'' అని అడిగింది భర్తను ఊర్మిళ.

''ఆ... చాలా బాగుంది. నువ్వు సర్దడం బాగుండకపోవడమూనా? అసలా మాట అనే దమ్ములెవడికుంటాయి?''

''అబ్బ! వెటకారాలు కాదు, నిజం చెప్పండి. అసలు బాగుందా? లేదా? మళ్ళీ అన్నీ మార్చమంటారా?''

''చాలా బాగుంది. నిజం!'' ఇప్పుడేదైనా వంక పెడితే మళ్ళీ అన్నీ మార్చడానికి మరో గంట పడుతుంది. ఇప్పటికే మధ్యాహ్నం పన్నెండైంది. ఇక మళ్ళీ ఈ డెకరేషన్లయి ఇవాళ భోజనాలయ్యేసరికీ 'కార్తీక నత్తమే' కార్తీక మాసం కూడా కాదు. పుణ్యం దక్కడానికి- అనుకున్నాడు మనసులో లక్ష్మణరావు. అతడికీ ఇల్లుసర్దిన తీరు నిజంగానే నచ్చింది. 'ఊర్మిళ తెలివైందే' అని మనసులో అనుకున్నాడు. పైకి మెచ్చుకునే స్వభావం కాదు అతడిది.

★ ★ ★

''రండి రండి బావగారూ! రండి అల్లుడు గారూ!'' అంటూ ఆహ్వానించాడు లక్ష్మణరావు వియ్యంకుడినీ, అల్లుణ్ణీ.

''రండి వదినెగారూ! రామ్మా! పార్వతీ! రామ్మా వసుధా!'' అంటూ ఊర్మిళ వియ్యపురాలినీ, కూతురు వసుధని, కూతురి ఆడపడుచుని ఆహ్వానించింది.

టిఫిన్లు, భోజనాలు అన్నీ అయ్యాక మధ్యాహ్నం వాళ్ళంతా ఊరు చూడడానికి వెళ్ళినప్పుడు ఒంటరిగా ఉన్న వసుధని అడిగింది ఊర్మిళ.

''వాళ్ళంతా నీతో ఎలా వుంటున్నారమ్మా? అంతా నిన్ను బాగా చూస్తున్నారా? మరేం సమస్యలు లేవు కదా!'' అంటూ.

''ఆయనకి, నాకు ఏ సమస్యలూ లేవమ్మా! మా మావగారు కూడా అభిమానంగానే చూస్తారు. మా అత్తగారికి, ఆడపడుచుకి మాత్రం నేనింకా త్వరగా పన్లు చెయ్యడం లేదని, నాకేమీ చేతకాదని, పిల్లిమీద, ఎలక మీద పెట్టి అంటూ వుంటారు. వాళ్ళు ఏ పన్లు చెయ్యాలనుకుంటారో, అవి వాళ్ళు చెప్పకుండా నేనే కనిపెట్టి చెయ్యాలిట. నన్ను డైరెక్ట్‌గా ఏమీ అనరనుకో!'' మెల్లిగా చెప్పింది వసుధ, తల్లితో.

''పోనీలేమ్మా! అతను అభిమానంగా చూస్తే చాలు. అంతా కలిసి ఉమ్మడిగా ఉన్నప్పుడు అందరూ సరదాగా కలిసిపోతేనే ఆనందంగా ఇల్లు స్వర్గంలా ఉంటుంది. లేకపోతే నరకంగానే మారుతుంది. మీ ఆయన ఒక్క కొడుకు. అత్తమామలు దగ్గరే వుంటారు. పెళ్ళికాని ఆడపడుచూ వుండక ఎక్కడికి వెళ్తుంది? వేరేగా వెళ్ళడం ధర్మం కాదు. వాళ్ళు నిన్ను డైరెక్ట్‌గా అనడం లేదు కదా! నిజంగా నీలో తప్పువుంటే సర్దుకోడానికి ప్రయత్నించు. వాళ్ళ పనులు మెల్లిగా చూసి చెయ్యడం అలవాటు చేసుకో! వాళ్ళు నీ తప్పు లేకుండా అనవసరంగా మాటలు అంటే వినీ విననట్లు ఊరుకో! అనవసరంగా నువ్వూ నోరు చేసుకుంటే గొడవవుతుంది. మధ్యలో అతను నలిగిపోతాడు'' ఊర్మిళ కూతురికి హితవు చెప్పింది.

★ ★ ★

వసుధ, భర్త షాపింగ్‌కి వెళ్ళిన సమయం చూసి ఊర్మిళతో వియ్యపురాలు చెప్పింది.

''మీ అమ్మాయికి మీరేమీ పనిపాటలు నేర్పినట్లు లేదు. ఏదైనా పని చెప్తే గంట చేస్తుంది.

తనకి తానుగా ఏ పనీ క ల్పించుకుని చెయ్యదు. చురుగ్గా అన్ని పన్లూ త రగా నొల్లుకుని త్వరగా ముగించుకోవడం తె ముదు. మేము అన్ని పన్లూ ముగించుకుని చ్చినా మీ అమ్మాయి ఒక్క పని దగ్గరే వుంట ంది. అదే పూర్తవదు'' అని అత్తగారంటే, ''క లుపుగోలుతనం కూడా తక్కువే! మేము ఎం సరదాగా వుండాలని ప్రయత్నించినా తను అ టీ ముట్టనట్లు ముభావంగానే వుంటుంది'' ని ఆడపడుచు పార్వతి చెప్పింది.



ఊర్మిళ మనసు వుక్కుమన్నా పైకి కనబడనీయకుండ ''పెళ్ళైన కొత్తలో ఎవరైె అలా వుంటారండీ! కొన్నాళ్ళు లవాటు అయితే సర్దుకుంటా . మా అమ్మాయి చదువులత ఇంటి పన్లు అంతగా నేర్చు కోలేదు. అయినా పుట్టింటి పన్లు అత్తింటి పన్లకీ అలవాట్లకీ తేడా ంటాయి కదా! ఇక్కడి పన్లు లవాటైనా అక్కడి పన్లు కొత్తగానే ంటాయి. కొన్నాళ్ళు అలవాటైతే రుకుదనం అదే వస్తుంది. ఇక లుపుగోలుతనం అంటారా? కొత్త ళ్ళు, కొత్త వాతావరణం కదా! ఏం మాట్లాడితే ఏమనుకుంటారోననే భయం వుంటుంది. అదీకాక నుంచీ దూరమైన బెంగ కూ మనసులో వుంటుంది. రువాత దాన్ని మీరు, మిమ్మ అదీ అర్థం చేసుకోడానికి కొంత సమయం కావాలి క ండీ! అప్పుడే కలుపుగోలు నిషి కాదని అనేయడం ధర్మం కాదు. మా అ మ్మాయి మనసు మంచిదే. ముందు ముందు మీ తెలుస్తుంది'' చెప్పింది ఊర్మిళ ధైర్యంగా.

వియ్యపురాలు, డపడుచు ఊర్మిళకేసి అదోలా చూసేసి ఊ కున్నారు. ఊర్మిళ తమ ఎదురుగా కూతురు సుధని తిట్టి బుద్ధులు చెప్పాలని ఆశించారు వారు. ఊర్మిళ తమకే నీతులు చెప్పేసరికి ఇం ఏమీ అనలేకపోయారు. పండగ నాలుగు రోజు లా హడావిడిగా గడిచిపోయింది. అంతా వెళ్ళిపో యారు.

★ ★ ★

''వసుధ ఎలా ందో? ఏం తోచడం లేదండీ!'' అంది ఓ రో జు ఊర్మిళ భర్తతో.

''వారానికి ఓ రో అది ఫోన్ చేస్తోంది. లేకపోతే నువ్వు చేస్తూనే వున్నావు. అప్పుడప్పుడు ఉత్తరాలు కూడా రా స్తానే వుంది కదా! ఇంకెందుకు బెంగ?'' అన్నాడు లక్ష్మణరావు.

''ఫోన్‌లో మాట్లాడుతున్నప్పుడు వాళ్ళు వింటారని ఏమీ చెప్పడం లేదేమో. ఉత్తరాలు వాళ్ళాయన చూస్తాడేమో! అందుకని ఏమీ రాయడం లేదేమో!'' అంది ఊర్మిళ.

''మీ ఆడవాళ్ళ బుర్రలో ఏముంటాయో అవి మీకే తెలియాలి. అబ్బ! ఏం అనుమానాలో!'' అన్నాడు లక్ష్మణరావు.

''పోనీ! అలాగే అనుకోండి. నాకు ఓసారి వెళ్ళి అమ్మాయిని చూసేసి రావాలని ఉందండి. రెండు నెలలయిపోయింది చూసి''

''సరే! వెళ్ళిరా! రెండు రోజులు నేను వండుకుంటాను. లేకపోతే ఏ హోటల్లోనో తింటాను. మరేం ఫరవాలేదు వెళ్ళు'' అన్నాడు లక్ష్మణరావు.

ఊర్మిళ హుషారుగా ప్రయాణం కట్టింది.

**ఆర్.ఎస్.హైమవతి**

★ ★ ★

తల్లిని చూడగానే ఆశ్చర్యానందాలతో ఎదురొచ్చింది వసుధ.

''వదినగారు హఠాత్తుగా కబురయినా లేకుండా ఊడిపడ్డారు. ఏమిటో విశేషం?'' అంటూ నవ్వుతూ ఎదురొచ్చింది వియ్యపురాలు.

''ఏమీ లేదండీ! అమ్మాయిని చూసి రెండు నెలలయింది కదా! ఓసారి చూడాలనిపించి వచ్చాను. ఎప్పుడూ ఇన్ని రోజులు అమ్మాయిని చూడకుండా వుండలేదు కదా!'' అంది ఊర్మిళ.

''కడుపు తీపి అలాగే ఉంటుంది లెండి'' అంది వియ్యపురాలు.

''అత్తయ్యగారూ కులాసాగా వున్నారా? మామగారు రాలేదా?'' అంటూ పలకరించాడు అల్లుడు.

## అంతరంగంలో ఏముందో?

**అంత్రా మాలికి అంతరంగంలో ఏముందో ఆమె కౌగిట్లో చిక్కుకున్న కరణ్‌ని అడిగితే పోలా? పాపం ఆయన్ని మాత్రం పొలిటీషియన్ల వద్ద విలేకరిలా ఇబ్బంది పెట్టడం ఎందుకూ? ఇంకెప్పుడైనా చాన్స్ వచ్చినప్పుడు చూద్దాం. ప్రస్తుతానికి ఈ సీన్‌ని చూసే ఆనందిద్దాం.**

-గీతా శ్రీనివాస్



''అత్తయ్యగారూ! ఎప్పుడొచ్చారు? అంతా కులాసాయేనాండీ?'' అంటూ పలకరించింది ఆడపడుచు పార్వతి.

వియ్యంకుడుగారు- ''ఏమండీ అక్కయ్యగారూ! ఇదేనా రావడం! బావగారు కూడా రావలసింది. ఖాళీయే కదా! ఆయన కులాసాయేనా?''

అందరి ముఖాల్లోనూ ఆనందమే కానీ మునుపటి మబ్బులు కనబడలేదు ఊర్మిళకి. అందరి మాటలూ, చేతలూ పరిశీలిస్తోంది ఊర్మిళ. ''లేదన్నయ్యగారూ! మీ బావగారికి ఇల్లు కదలడం బద్ధకం. మరీ తప్పని సరయితే తప్ప ఇల్లు కదలరు. అందుకే అమ్మాయిని చూడాలనిపించి నేనే బయల్దేరి వచ్చాను'' అంది ఊర్మిళ.

అమ్మాయికి పెళ్ళి చెయ్యగానే సరికాదు, ఆమె సంసారం సుఖంగా సాగుతోందో లేదోనని తల్లికి కొన్నాళ్ళు బెంగగానే వుంటుంది. తండ్రికి అంతగా వుండదు. ఉన్నా వాళ్ళు ఉదాసీనంగా ఉండగలరు. పూర్వపు రోజుల్లోలాగా దగ్గర బంధువులలోను, దగ్గర ఊళ్ళల్లోనూ అమ్మాయికి పెళ్ళి చేస్తే తెలిసినవాళ్ళే, మనవాళ్ళే కదాని కొంత ధైర్యం. ఇప్పుడలా కాదు. పరాయివాళ్ళు, దూరప్రాంతాలు, మనుషులు, మంచి చెడ్డలు తెలియకపోయినా పెళ్ళిళ్ళు జరిగిపోతున్నాయి. కూతురి సంసారం బాగుందని తెలిసి కూతురి ముఖంలో ఆనందం చూసే వరకూ తల్లికి మనసు కొట్టుకుంటూనే వుంటుంది.

''వదినా! వదినా!'' అంటూ పార్వతి వసుధతో బాగానే మాట్లాడుతోంది. అత్తగారు ''వసుధా! వసుధా!'' అని అన్నిటికీ పిలుస్తూ కలహాలు అడుగుతూ సరదాగానే మాట్లాడుతోంది. వసుధ కూడా నవ్వుతూ అందరితో సరదాగానే అందరికీ తలలో నాలుకలా వుంటోంది. ఎవరి ముఖాల్లోనూ తప్పనిసరిగా మాట్లాడుతున్నట్లు గాని, నటిస్తున్న సూచనలుగాని కనిపించలేదు. సరదాగా అందరూ మనసారా మాట్లాడుకుంటున్నట్లుగానే కనబడుతోంది. ఊర్మిళ మనసు కుదుటపడింది. ఆమె సందేహం, భయం విడిపోయాయి.

మధ్యాహ్నం భోజనాలయ్యాక అంతా కలిసి హాల్లో కూర్చుని సరదాగా కబుర్లు, జోక్‌లు వేసుకున్నారు.

సాయంకాలం పక్కన పెరట్లోకి వెళ్ళింది ఊర్మిళ. అక్కడ కొత్తగా నాటిన వంగనారు మొక్కలు తలలు వేళ్ళాడేసి ఉన్నాయి.

''వదినగారూ! ఆ వంగ మొక్కలు అలా తలలు వేళ్ళాడేసి వున్నాయేమిటి?'' అడిగింది ఊర్మిళ వియ్యపురాలిని.

''నారు మొక్కలు కొత్తగా నిన్ననే విడదీసి నాటామండీ! అవి నాటుకుని తలలెత్తడానికి కనీసం నాలుగైదు రోజులన్నా పడుతుంది. అదీ బాగా ఎరువువేసి నీళ్ళు పోస్తేను. లేకపోతే ఇంకా ఎక్కువ రోజులు పడుతుంది. కొన్ని చచ్చిపోతాయి కూడాను'' అంది వియ్యపురాలు.

''పుట్టినచోట ఏపుగా పెరిగిన నారు మొక్కలు విడదీసి నాటే సరికే కొత్తచోట వేళ్ళు పాతుకుని నాటుకోడానికి వారం రోజులు పడితే, మరి పుట్టింట్లో గారాబంగా కనీసం ఇరవై ఏళ్ళు పెరిగిన అమ్మాయిలు అత్తవారి ఇళ్ళల్లో కొత్త వాతావరణంలో, కొత్త మనుషుల మధ్య, కొత్త అలవాట్లకి, కొత్త పద్ధతులకి మరి అలవాటు పడడానికి ఎంతకాలం పడుతుందంటారు?'' అడిగింది నర్మగర్భంగా ఊర్మిళ.

ఊర్మిళకేసి నిశితంగా చూసిన వియ్యపురాలు ఊర్మిళ ఏ భావంతో అడిగిందో అర్థం చేసుకుని- ''ఆరు నెలలు'' అంది నవ్వుతూ.

ఊర్మిళ కూడా నవ్వేసి ''అంతే కాదు వదినగారూ! మీలా అర్థం చేసుకుని ఆదరించే అత్తమామలైతే మీరు చెప్పినట్లు ఆరు నెలలు. లేకపోతే ఇంకా ఏళ్ళు కూడా పట్టొచ్చు'' అంది ఊర్మిళ నవ్వుతూ. ఆవిడ శృతి కలిపింది. ✻